# అక్రమ మట్టి తవ్వకాలతో రైతు భూమి ధ్వంసం

**- రెవెన్యూ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ డిమాండ్**






**రాయదుర్గం,మే31.అక్షర టైమ్స్:** రాయదుర్గం పట్టణం గౌడ లేఔట్, జగనన్న కాలనీలో రైతుకు చెందిన భూమిలో ఆదివారం ఉదయం 169 సర్వే నంబర్ నుండి జేసీబీలు, టిప్పర్లతో అక్రమంగా మట్టి తవ్వకాలు నిర్వహించారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యు డు బంగి శివ తెలిపారు.రైతుల అనుమతి లేకుండా దాదాపు 70 టిప్పర్ల మట్టిని తరలించి భూమిని గుంతలమయం చేశారని, రైతులు అడ్డుకుంటే "టీడీపీ నాయకుల అండదండలు మాకు పుష్కలంగా ఉన్నాయి, మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు" అని బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు. భూమి గుంతలమయమైతే రైతు పంట వేసుకోలేక పూర్తిగా నష్టపోతాడని ఆవేదన వ్యక్తం చేశారు.రెవెన్యూ అధికారులకు ఎస్ఎఫ్ఐ సూటి ప్రశ్నలు1. రాయదుర్గం చుట్టూ గత 6 నెలల్లో ఎన్ని అక్రమ మట్టి కేసులు నమోదు చేశారు? ఎంత జరిమానా వసూలు చేశారు 2. ప్రభుత్వ, పోరంబోకు భూముల్లో తవ్వకాలకు ఎవరు అనుమతి ఇచ్చారు?3. రాత్రి వేళల్లో జేసీబీలు, టిప్పర్లు తిరుగుతున్నా ఎమ్మార్వో , ఆర్ ఐ, వీఆర్ లు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?4. మైనింగ్ శాఖ అనుమతి లేకుండా తవ్వే వారిపై క్రిమినల్ కేసులు ఎందుకు నమోదు చేయడం లేదు?5. అక్రమ తవ్వకాల వల్ల భూగర్భ జలాలు, పర్యావరణ నష్టానికి బాధ్యులు ఎవరు? కావున వీరిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు.మా డిమాండ్లు1. తరలించిన మట్టిని తిరిగి రైతు భూమిలో వేసి చదును చేయాలి.2. అక్రమ తవ్వకాలు జరిపిన టీడీపీ నాయకులు, జేసీబీలు, టిప్పర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.3. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి.4. నియోజకవర్గంలో అక్రమ మట్టి తవ్వకాలపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలి. 15 రోజుల్లో చర్యలు తీసుకోకపోతే కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తామని,తవ్వకాల స్థలాల్లో నిరవధిక దీక్షలు చేపడతామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ కమిటీ సభ్యులు తీవ్రంగా హెచ్చరించారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా /శ్రీ సత్యసాయి జిల్లా

# ఘనంగా కనకదాస ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం







**అనంతపురం,మే31.అక్షర టైమ్స్:** ఉమ్మడి అనంతపురం జిల్లా కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక గుత్తి రోడ్డులోని కనకదాస కళ్యాణ మండపంలో పదవ తరగతిలో 550 మార్కుల పైన ఇంటర్మీడియట్ లో 900 మార్కులు పైన వచ్చిన 489మంది అత్యంత ప్రతిభ కనబరిచిన అనంతపురం శ్రీ సత్యసాయి జిల్లాల విద్యార్థిని విద్యార్థులకు కనకదాస ప్రతిభా పురస్కారాలు మంత్రి సవిత, హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం జిల్లా కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పద్మావతి మంగళ కుంట నాగరాజు, ట్రెజరర్ అట్టే ఓబులేసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ, ఆర్థికంగా వెనుక బడిన తరగతుల సంక్షేమం, చేనేత, జోలి శాఖ మంత్రి సవిత, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కే పార్థసారధి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే మల్లికార్జున, కురుబ సంఘం జిల్లా అధ్యక్షులు తుప్పటి ఈశ్వరయ్య, రాష్ట్ర కురుబ సంఘం మహిళా అధ్యక్షురాలు బుల్లె శివ బాల, ఇంటెలిజెన్స్ ఎస్ పి వెంకటరాముడు వీరితోపాటు అనంతపురం సత్యసాయి జిల్లాల నలుమూలల నుండి విద్యార్థులు వారి తల్లిదండ్రులు రాజకీయ ప్రముఖులు వివిధ రంగాలలో పేరుగాంచిన మేధావులు వివిధ శాఖల ఉద్యోగులు కుల పెద్దలు బంధుమిత్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారు . ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మంత్రి సవిత మాట్లాడుతూ.. మన కురుబ విద్యార్థులు ఇంత మంది ప్రతిభ కనబరచడం మన కులానికి గర్వకారణం అని మీరు భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయిలు, మార్గదర్శకులు అని మీరు భవిష్యత్తులో మంచి ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి మీరు మీ తల్లిదండ్రులకు ఈ సమాజానికి మన కురుబ కులానికి ఉపయోగపడాలని మీకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు.మీలో ఎవరైనా సివిల్స్ చదవాలనుకుంటే నేను మీకు ఉచితంగా కోచింగ్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. హిందూపురం పార్లమెంటు సభ్యులు పార్థసారథి మాట్లాడుతూ.. విద్యతోనే సమాజంలో మనకు సముచిత గుర్తింపు లభిస్తుందని మీరు సామాజికంగా,ఆర్థికంగా,ఎదగాలని ఉన్నత ఉద్యోగాల్లో రాణించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకుని స్థిరపడాలని ఆకాంక్షించారు అంతేకాకుండా ఎవరైనా సివిల్స్ కోచింగ్ కు ఢిల్లీ వస్తే వారందరికీ ఉచిత వసతి సదుపాయం కల్పిస్తామని తెలియచేసారు.మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ విద్యా పరంగా అభివృద్ధి చెందినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యం అవుతుందని దానికోసమే మీరు అహర్నిశలు కష్టపడాలని తెలియజేశార. డాక్టర్ మహేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదవగలిగితే మీరు ఉన్నత ఉద్యోగాలకు, మీరు అనుకున్న లక్ష్యలను చేరుకుంటారని తెలియచేసారు.కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె మల్లికార్జున మాట్లాడుతూ.. మారుమూల గ్రామంలో విద్యార్థులు సైతం నాణ్యమైన విద్యను పొందుతున్నారని ఈ ఫోటి ప్రపంచంలో తట్టుకుని ఇన్ని మార్కులు తెచ్చుకోవడం మనందరికీ గర్వకారణం అని కొనియాడారు. కురుబ సంఘం జిల్లా అధ్యక్షులు తుప్పటీశ్వరయ్య మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి వచ్చిన వేల మంది విద్యార్థులు తల్లిదండ్రులు అందరికీ నాకు భోజనం పెట్టే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను అని తెలియజేశారు.ఎస్ పి వెంకటరాముడు మాట్లాడుతూ.. మీ ప్రతిభ ఇంతటితో ఆగిపోకుండా మరింత ఉత్సాహంతో కష్టపడి ఇష్టపడి చదివి ఐఏఎస్,ఐపీఎస్ లు సాధించి సమాజానికి సేవ చేసే విధంగా మీరు మారాలని తెలియజేశారు. మాస్టర్ మైండ్స్ బసవయ్య మాట్లాడుతూ మనం సమాజంలో గౌరవ మర్యాదలు పొందాలంటే మనం విద్యాపరంగా, వైద్యరంగాలలో రానించి అందులో అందరికంటే ఉన్నతంగా చదవగలిగితే మన గౌరవం పెంపొందుతుందని తెలియజేశారు. గుత్తి డిప్యూటీ డీఈవో మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచి స్థాయికి వెళ్లాలంటే మీరు అనుకున్న లక్ష్యం సాధించాలంటే ఒక స్థిరమైనటువంటి లక్ష్యం గమ్యం ఏర్పరచుకొని ఆదిశగా సాగాలని తెలియజేసారు.ఎస్ వి వై పి మేనేజింగ్ డైరెక్టర్ పోతలయ్య మాట్లాడుతూ., విద్యార్థుల ఎదుగుదలకు తనవంతు సహాయ సహకారాలు అందించాలానే ఉద్దేశంతో అత్యంత ప్రతిభ కనబరిచిన 489 విద్యార్థులకు లక్ష రూపాయలు విలువ చేసే ఎగ్జిక్యూటివ్ ఫైల్స్ ను,అంతేకాకుండా ఫస్ట్ సెకండ్ వచ్చిన 6 మంది విద్యార్థులకు తనవంతుగా ఒక్కొక్క విద్యార్థికి 5000 రూపాయలను చొప్పున 30000/-రూపాయలు అందిస్తున్నందుకు సంతోషపడుతున్నాను అన్నారు.రుచిస్ రమణ మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని ఎంతో క్రమశిక్షణతో నడిపి విజయవంతం చేసిన కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్సి ఇన్ఫ్రా ప్రాజెక్టు డైరెక్టర్ రవితేజ చెరుకురి గారు మాట్లాడుతూ అందరికి మెమొంటోస్ ఇచ్చే భాగ్యం నాకు రావడం నేను ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను మీరందరూ మంచి ఉన్నత చదువులు చదివి మంచి స్థానాల్లో ఉండాలని ఆకాంక్షించారు.అదేవిధంగా 10వ తరగతిలో 550 ఇంటర్లో 900 పైన మార్కుల సాధించిన అత్యంత ప్రతిభ గలిగిన 489 మందికిమెమెంటో, మెడల్, ప్రశంస పత్రంతో పాటు ప్రతి విద్యార్థికి 500 రూపాయలుతో ప్రతిభా పురస్కారాలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం మంత్రివర్యులు సవిత ని,ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించిన హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారధి గారు 50 వేలు,ఎస్వీవైపి మేనేజింగ్ డైరెక్టర్ గరుడంపల్లి పోతులయ్య లక్ష రూపాయలు, వచ్చిన వారందరికీ మంచి రుచికరమైన భోజన సదుపాయం ఏర్పాటు చేసిన దతుప్పటి ఈశ్వరయ్య గారికి, కేసీ రామన్న హాస్పిటల్ అధినేత డాక్టర్ ఖజ మహేష్ 50 వేల రూపాయలు,రుచిస్ రెస్టారెంట్ అధినేత బండి వెంకటరమణ 50 వేలు,ఆర్సి ఇన్ఫ్రా ప్రాజెక్టు మేనేజింగ్ డైరెక్టర్ రవితేజ చెరుకూరి 50వేలు, మెడల్స్ దాత ఆకుతోటపల్లి మురళీమోహన్, గుత్తి ఉప విద్యాశాఖ అధికారి గారికి, రిటైర్ టీచర్ రాయదుర్గం నాగరాజు తదితరులను కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పద్మావతి,ప్రధాన కార్యదర్శి మంగలకుంట నాగరాజు, కోశాధికారి అట్టే ఓబులేసు, గౌరవాధ్యక్షులు దండు వెంకటరాముడు,అడ్వైజర్ చైర్మన్ గజ్జల రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీ పెనకలపాటి జనార్ధన్,చిట్రా సూర్యనారాయణ, బి కె నారాయణ, ఉపాధ్యక్షులు బుల్లె ఆదినారాయణ, పాటిల్ హరికృష్ణ చిట్రా పుల్లయ్య, గోసల వెంకటరాముడు, ఋషింగమయ్యా, జగన్నాథ్, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ బుల్లె శంకర్, కార్యదర్శులు పరంధామా, ప్రతాప్, అక్కులప్ప, ఉమేష్, అట్టే మల్లికార్జున విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు లు ప్రజాప్రతినిధులు ఉద్యోగులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యాకుసుమాలను వికసింపచేసిన అధ్యాపకులు

**- చిత్తశుద్ధితో నేర్పిన విద్య**

**- విద్యలో ఎంతో ఎత్తుకు ఎదిగిన విద్యార్థులు**

**- పదవీవిరమణ చేసిన హెచ్.ఎం.కు ఘనసన్మానం**



**పెద్దవడుగూరు,మే31.అక్షర టైమ్స్:** విద్యార్థులను తమ పిల్లలుగా భావించి గురుతర బాధ్యతతో విద్య నేర్పిన గురువు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ.వి.సుధాకర్ బాబు పదవీవిరమణ చేశారు. కాగా సహోధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు ఆదివారం పాఠశాల ప్రాంగణంలో ఘనంగా సత్కరించారు. ఇక్కడ చదివిన ఎంతో మంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఘనత ప్రధానోపాధ్యాయులు, ఎవి. సుధాకరబాబుదేనని పలువురు ప్రశంసించారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధితో పాటు, విద్యాభివృద్ధికి ఆయన తీసుకున్న చర్యలు అభినందనీయం అని ఉపాధ్యాయులు కొనియాడారు. ఉన్నత పాఠశాల సిబ్బంది ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో గ్రామపెద్దలు వీరభద్రాచారి, జయరామిరెడ్డి, ఉపాధ్యాయురాలు రామతులసి పలువురు పాల్గొని మాట్లాడుతూ సుధాకర్ బాబు సేవలు మరువలేనివి అని అన్నారు.ఆయన ఎందరో ఉపాధ్యాయులకు ఆదర్శనీయులని అన్నారు. విద్యార్థుల చదువుల పట్ల హెచ్ఎం అంకితభావంతో పనిచేసి వారి ఉన్నత భవిష్యత్ కు చేయూతనిచ్చారని అన్నారు. ప్రస్తుతం పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనుల్లో నాణ్యత పాటించి పాఠశాల అభివృద్ధికి పాటుపడ్డారని తెలిపారు. ఆయన ఎక్కడ పనిచేసినా అక్కడ అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారని వ్యాఖ్యానించారు. హెచ్ఎం చేసిన సేవలను కొనియాడుతూ పలువురు మండల విద్యాధికారులు రాముడు, గురుప్రసాద్, ఎమ్మార్సీ సిబ్బంది హెచ్ఎం. సుధాకరబాబును శాలువాలు కప్పి, పుష్ప గుచ్చాలు అందచేసి మిగిలిన జీవితకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని అభిలషించారు.


# రూ.790 కోట్లతో హంద్రీనీవా కాలువ విస్తరణ నిధులు మంజురు పై హర్షం

**సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చల్లపల్లి వీరయ్య చౌదరి**



**కళ్యాణదుర్గం,మే31.అక్షర టైమ్స్:** కృష్ణా జలాలను రాయలసీమ ప్రాంతానికి చేర్చే హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్)-2లో మూడు ప్రధాన పనులను రూ.790 కోట్లతో చేపట్టేందుకు మంగళవారం జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ పరిపాలనా ఆమోదం ఇచ్చారు. అమరావతి, మే 26(ఆంధ్రజ్యోతి): కృష్ణా జలాలను రాయలసీమ ప్రాంతానికి చేర్చే హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్)-2లో మూడు ప్రధాన పనులను రూ.790 కోట్లతో చేపట్టేందుకు మంగళవారం జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ పరిపాలనా ఆమోదం ఇచ్చారు. రూ.159.20 కోట్లతో అనంత వెంకటరెడ్డి హంద్రీనీవా సుజల స్రవంతి రెండో దశ కాలువ అభివృద్ధి పనులను 0.000 కిలోమీటర్ల నుంచి 20.000 కిలోమీటర్ల వరకూ చేపడతారు. ఈ పనుల్లో సీఎం అండ్ సీడీ వర్క్స్ కూడా ఉంటాయి. మడకశిర బ్రాంచి కెనాల్ టన్నెల్ లైనింగ్ పెనుగొండ మండలం దాకా ఉంటుంది. ఈ పనులకు కొనసాగింపుగా 20.000 కిలోమీటర్ల నుంచి 53.300 కిలోమీటర్ల దాకా అదనపు వెంట్‌లను (నీటి ప్రవాహ దారులు) 18.18 క్యూసెక్కుల సామర్థ్యంతో రూ.477.18 కోట్లతో సీఎంఅండ్‌సీడీ వర్క్స్ చేపడతారు. ఈ పనులను కొనసాగిస్తూ 53.300 కిలోమీటర్ల నుంచి 71.000 కిలోమీటర్ల దాకా మడకశిర బ్రాంచి కెనాల్‌లో 18.18 క్యూసెక్కుల నీటి ప్రవాహం వెళ్లేలా అదనపు దారులు (వెంట్) సీఎం అండ్ సీడీ పనులు చేపట్టేందుకు రూ.154 కోట్లు అవుతాయని అంచనా వేశారు. ఈ పనులన్నీ ఆమోదించిన డిజైన్ల మేరకే చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సీఈ సీడీవో డిజైన్లు, డ్రాయింగులు, లైనింగ్‌లు, స్ట్రక్చర్లు, కాలువ వెడల్పు తదితర అంశాలను ముందుగానే స్పష్టం చేస్తారని వెల్లడించారు. ఇసుకపై ప్రభుత్వ తాజా విధానం అమలవుతుందని పేర్కొన్నారు.

# గుమ్మగట్ట కురుబ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**రాయదుర్గం,మే31.అక్షర టైమ్స్:** రాయదుర్గం పట్టణంలోని ఆదివారం ఉదయం 11 గంటలకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు గుమ్మగట్ట మండలం కురుబ సంఘం నూతన కమిటీ ఎన్నుకోవటం జరిగింది. ముఖ్యఅతిథిగా కురుబ సంఘం అధ్యక్షుడు కోటి బసవ పాల్గొని ఆయన అధ్యక్షతన ఎన్నుపోవటం జరిగింది. గుమ్మగట్ట నూతన కురుబ సంఘ అధ్యక్షు డి గా గోన బావి మారన్న, ఉపాధ్యక్షు డి గా మారంపల్లి నాగేష్, గుమ్మగట్ట వన్నూరప్ప, ప్రధాన కార్యదర్శిగా గలగల నాగరాజు, కార్యదర్శిలుగా సందీప్, కొత్తపల్లి వెంకటేశులు, మారంపల్లి శివన్న, మారంపల్లి రుద్రయ్య, గలగల అశోక్, దేవి రెడ్డి పల్లి కృష్ణమూర్తి, మారంపల్లి నీలయ్య, మారంపల్లి హనుమంతప్ప, గా ఎన్నుకోవటం జరిగింది, ఈ కార్యక్రమంలో కందరి దుర్గప్ప,కె మరి స్వామి, గుమ్మగట్ట గిరి మల్లప్ప, గోనబావి రమేష్ పాల్గొనడం జరిగింది.

# పదవ తరగతి విద్యార్థినికి సన్మానం



**పెద్దవడుగూరు,మే31.అక్షర టైమ్స్:** పెద్దవడుగూరు ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదివిన విద్యార్థిని జనూష 523 మార్కులు సాధించి పాఠశాలకు పేరుప్రతిష్టలు తీసుకురావడంతో గ్రామానికి చెందిన విశ్రాంత వీఆర్వో శ్రీనివాసరావు జ్ఞాపకార్థం ఆయన కుమారులు పవన్ కుమార్, అమర్ ఆదివారం జనూషను సన్మానించారు. ఈసందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వారు పాల్గొని ఇక్కడి పాఠశాలలో చదివిన ప్రతి విద్యార్థి మంచి మార్కులు సాధిస్తే తప్పక ప్రోత్సహించడంతోపాటు నగదు అందజేస్తున్నామని ప్రతి విద్యార్థి అత్యధిక మార్కులు సాధించాలని వారు కోరారు. అనంతరం విద్యార్థినికి నగదుతోపాటు షీల్డ్ బహుకరించి సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకరబాబు, పలువురు పాల్గొన్నారు.

# కుమారుడు చనిపోయాడు అనే విషయం తెలిసిన వెంటనే తల్లి ఉరేసుకొని ఆత్మహత్య





**కళ్యాణదుర్గం,మే31.అక్షర టైమ్స్:** కంబదూరు మండల కేంద్రానికి చెందిన అభిజిత్ కుమార్ అనే 15 సంవత్సరాల వయస్సు కలిగిన బాలుడు , సమ్మర్ దృష్ట్యా సరదా కోసం ఈతకు వెళ్ళి మృతి చెందిన విషాద ఘటన ఆదివారం చోటు చేసుకుంది.ఉన్న ఒక్క గానొక్క కుమారుడు మరణించాడన్న వార్త తెలిసిన తల్లి అనిత సుమారు 37 సంవత్సరాల వయసు గల ఆమె గ్రామ చివర్లో ఉన్న ఓ గుట్టలోని చెట్టుకు ఉరి పోసుకుని ఆత్మ హత్య చేసుకుంది.దీంతో ఆ కుటుంబం లో, గ్రామం లో విషాద ఛాయలు అలుముకున్నాయి.విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ లోకేష్ కుమార్ ఘటన ప్రాంతాల్లోకి వెళ్లి , సమాచారాన్ని వెలికి తీస్తున్నారు.

# మర్తాడు,కోటంక చెరువులకు సాగునీరు శాశ్వత పరిష్కారం






**పామిడి/గార్లదిన్నె,మే31.అక్షర టైమ్స్:** గార్లదిన్నె మండలంలోని మర్తాలు కోటంక చెరువులకు సాగునీరును అందించేందుకు శాశ్వత పరిష్కారంకై ఆదివారం ఏడీసీసీ బ్యాంక్ జిల్లాచైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి ఆధ్వర్యంలో సింగనమల నియోజకవర్గం శాసనసభ్యులు బండారు శ్రావణిశ్రీ శాశ్వత పరిష్కార మార్గాలపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలన చెప్పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కూడేరు సమీపంలోని నారాయణరెడ్డిపల్లి వయా ఫారెస్ట్ ప్రాంతం నుంచి రేమాకుల చెరువుకుంట ద్వారా మర్తాడులోని బ్రాహ్మణపల్లి చెరువుకు నీటిని తరలించే ప్రతిపాదిత మార్గాన్ని అధికార బృందంతో కలిసి పరిశీలించారు. రైతులకు సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే సంకల్పంతో ఫారెస్ట్ ప్రాంతంలో దాదాపు 10 కిలోమీటర్ల మేర కాలి నడకన ప్రయాణించి, అక్కడి భౌగోళిక పరిస్థితులు, నీటి వనరులు, సహజ జలప్రవాహ మార్గాలు, చెరువులకు నీటిని తరలించే అవకాశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. ఈ ప్రాజెక్టు అమలులో భాగంగా దాదాపు 7 కిలోమీటర్ల మేర నూతనకాలువ నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందని, ఇందుకు సుమారు రూ.2.5 కోట్ల వ్యయం ఖర్చు అవుతుందని అధికారులు ప్రాథమికంగా వివరించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పూర్తి స్థాయి సాంకేతిక వివరాలతో సమగ్రప్రాజెక్టు నివేదిక (డిపిఆర్)ను మరియు వ్యయ (ఎస్టిమేట్)వివరాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి త్వరితగతిన సమర్పించాలని అధికారులను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశించారు. రైతే దేశానికి వెన్నెముక, రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, మర్తాడు, కోటంక ప్రాంత రైతులకు సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని , రైతుల అభ్యున్నతే మాప్రభుత్వ ప్రధాన లక్ష్యం, ధ్యేయమని ఆమె తెలిపారు. వారితోపాటు క్షేత్రస్థాయి పరిశీలనలో పాల్గొన్న మర్తాడు కోటంక రైతులు,ప్రజలు ఈసందర్భంగా వందలాది ఎగరాలకు సాగునీరును శాశ్వతంగా అందించేందుకు కృషి తోపాటు తీవ్రప్రయత్నం చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ఏడిసిసి బ్యాంక్ జిల్లా చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.

# కర్ణాటకలో సత్తా చాటిన తాడిపత్రి యువకుడు


**- బాడీబిల్డింగ్ ఛాంపియన్‌షిప్‌లో మూడో స్థానం**



**తాడిపత్రి,మే31.అక్షర టైమ్స్:** తాడిపత్రికి చెందిన యువ బాడీబిల్డర్ సాయిప్రకాష్ రెడ్డి కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరు లో శనివారం నిర్వహించిన ఐసీఎన్ మెన్స్ బాడీ బిల్డింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పాల్గొన్న ప్రతిభావంతులైన క్రీడాకారుల మధ్య జరిగిన ఈ పోటీల్లో సాయిప్రకాష్ రెడ్డి తన శారీరక దారుఢ్యం, ఫిట్‌నెస్ నైపుణ్యాలు, వేదికపై ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించారు.ఈ ప్రదర్శన ద్వారా న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా సాయిప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కఠినమైన శిక్షణ, క్రమశిక్షణతో కూడిన జీవనశైలి, అంకితభావం, నిరంతర సాధన వల్లే ఈ విజయాన్ని సాధించగలిగానని తెలిపారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి బాడీబిల్డింగ్ పోటీల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించి తాడిపత్రి పేరు దేశవ్యాప్తంగా నిలబెట్టేందుకు కృషి చేస్తానని చెప్పారు. సాయిప్రకాష్ రెడ్డి సాధించిన ఈ ఘనతపై తాడిపత్రి పట్టణ ప్రజలు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ విజయం స్థానిక యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# చిన్న సహాయముతో చిన్నారి పార్థసారథి ప్రాణాలు కాపాడండి





**పామిడి,మే31.అక్షర టైమ్స్:** అనంతపురం జిల్లా పామిడి మండలంలోని కట్టక్రిందపల్లి గ్రామంలోని గొల్ల చల్లా.ఎర్రిస్వామి, చల్లా.స్వాతి దంపతులకు జన్మించిన, 26నెలల చిన్నారి పార్థసారథి బ్లడ్ క్యాన్సర్ తో పోరాడుతున్నాడు. కిమోథెరఫీ, రక్తం, ఆసుపత్రి ఖర్చులు, ప్రయాణ ఖర్చులు మొత్తం 30 లక్షలు వరకు ఖర్చు అవుతుంది అనడంతో తల్లిదండ్రులు దిక్కుతోచని స్థితిలో నేలపట్టారు. అపర్ణ హస్తాలకోసం ఎదురుచూస్తున్నారు. లేక లేక కలిగిన బాలుని ఆరోగ్యంపై కొండంత ఆశలు అడియాసలు కావడంతో బాలుని ప్రాణాలను కాపాడవలసినదిగా ప్రార్థిస్తున్నారు. ఆ బాలుడు ప్రస్తుతం రక్త క్యాన్సర్,ల్యూకేమియాతో బాధపడుతూ చికిత్స పొందుతూ ప్రాణాలతో కొట్టుమిట్టులాడుతున్నాడు. బ్రతికించుకోవడానికి తల్లిదండ్రుల దగ్గర అంతటి ఆర్థిక స్తోమత లేకపోవడంతో సహాయ సంపత్తి చేయగలిగే సహృదయ దాన గుణవంతులు వారి వారి స్తోమతను బట్టి చిన్నదైన పెద్దదైన సహాయము చేసి చిన్నారి ప్రాణానికి జీవం పోయారని గ్రామస్తులు విశ్లేషకులు మేధావులు సహృదయులు కోరుతున్నారు. చిన్నారి తల్లిదండ్రుల చరవాణి 6303062125తో సంప్రదించి ఫోన్ పే చేయుదురని కోరుకున్నారు.

# కలలకు రెక్కలు తొడిగిన విమాన ప్రయాణం.!

- పదో తరగతి టాపర్లకు అపూర్వ బహుమతి
- తలుపుల మండలంలోని పేద విద్యార్థులకు హైదరాబాద్ టూర్








**కదిరి,మే31.అక్షర టైమ్స్:** చదువులో ప్రతిభ కనబరిస్తే అవకాశాలు వాటంతట అవే వస్తాయని మరోసారి రుజువైంది. శ్రీ సత్యసాయి జిల్లా తలుపుల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆరుగురు పేద విద్యార్థులకు జీవితాంతం గుర్తుండిపోయే అరుదైన బహుమతి లభించింది. ఎప్పుడూ విమానాన్ని దగ్గరగా కూడా చూడని ఈ విద్యార్థులు తొలిసారిగా ఆకాశయానం చేసే అవకాశం పొందారు. తలుపుల మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి ప్రథమ స్థానంలో నిలిచిన ఆరుగురు విద్యార్థులు ఆదివారం కడప విమానాశ్రయం నుంచి హైదరాబాద్‌కు విమానంలో ప్రయాణం చేశారు. హైదరాబాద్‌లోని ప్రముఖ చారిత్రక, పర్యాటక ప్రదేశాలను సందర్శించిన అనంతరం మంగళవారం స్వగ్రామాలకు చేరుకోనున్నారు. ఈ వినూత్న కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు మన్సూర్ ఆధ్వర్యంలో, కీర్తిశేషులు సుబ్బరాయుడు కుమారుడు, తలుపుల మండలంలో వ్యవసాయ శాఖ ఏవోగా విధులు నిర్వహిస్తున్న నాగ మధుసూదన్ సహకారంతో ఈ అవకాశాన్ని విద్యార్థులకు కల్పించారు. సైన్స్ ఉపాధ్యాయుడు తలమర్ల ప్రభాకర్ సమన్వయంతో ఈ కార్యక్రమం జరుగుతోంది. ఈ సందర్భంగా విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. "మేము ఇంతవరకు విమానాన్ని దగ్గరగా కూడా చూడలేదు. జీవితంలో తొలిసారి విమానంలో ప్రయాణించడం చాలా ఉత్సాహంగా ఉంది. ఈ అనుభవం మాకు మరింత ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలు సాధించేందుకు ఇది గొప్ప ప్రేరణగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు, ఉన్నత లక్ష్యాల వైపు వారిని ప్రోత్సహించే ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని కోరారు. "పుస్తకాలలో చదివిన ఆకాశయానాన్ని.. ఇప్పుడు స్వయంగా అనుభవిస్తున్నాం" అంటూ విద్యార్థుల ఆనందం చూసిన వారిని సైతం భావోద్వేగానికి గురి చేసింది.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డా"డి.సహదేవుడు బాధ్యతల స్వీకారం



**రాయదుర్గం, మే31.అక్షర టైమ్స్:** ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి), అనంతపురంలో చరిత్ర అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్న డా. డి. సహదేవుడు నేడు రాయదుర్గంలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించారు." కళాశాల ఎన్సిసి క్యాడేట్స్, కళాశాల అధ్యాపక బృందం గౌరవ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయదుర్గం కే .టి. ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించడం ఆనందదాయకంగా ఉందనీ , కళాశాల సమగ్రాభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక వసతుల అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల అమలుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. కళాశాల పురోగతికి స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పూర్వ విద్యార్థులు, శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ అధికారులు మరియు ఉన్నత విద్యాశాఖ అధికారుల సహకారం, సమన్వయంతో కృషి చేస్తానని పేర్కొన్నారు.అనంతరం కళాశాల తరగతి గదులను,ప్రయోగశాలలను, పరిసరాలను పరిశీలించారు.

# విద్యలో వాల్మీకి జాతి సత్తా

- 550 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం
- చదువే అభివృద్ధికి మార్గమంటూ ఉద్యోగుల ప్రేరణ









**కళ్యాణదుర్గం,మే31.అక్షర టైమ్స్:** వాల్మీకి సమాజం అభ్యున్నతికి విద్యే ప్రధాన ఆయుధమని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని వాల్మీకి ఉద్యోగులు పిలుపునిచ్చారు. పదో తరగతిలో 550 మార్కులకు పైగా సాధించిన వాల్మీకి విద్యార్థిని, విద్యార్థులను ఘనంగా సన్మానించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ, ఒకప్పుడు అవకాశాల కోసం పోరాడిన వాల్మీకి సమాజం నేడు విద్యారంగంలో విశేష ప్రతిభ కనబరుస్తోందని పేర్కొన్నారు. మహర్షి వాల్మీకి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు అభ్యసించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. విద్యతోనే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమవుతుందని, ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత పదవులను లక్ష్యంగా పెట్టుకుని కృషి చేయాలని విద్యార్థులకు హితవు పలికారు. 550 మార్కులకు పైగా సాధించిన విద్యార్థుల విజయాలు వాల్మీకి సమాజానికి గర్వకారణమని కొనియాడారు. కార్యక్రమంలో వాల్మీకి ముఖ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ భర్త సోము, పచ్చవల్లి తిప్పేస్వామి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు తిరుమల వెంకటేశులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, వాల్మీకి సంఘం నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ నాగేశ్వరరావు పై పెట్టిన కేసులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి : డిహెచ్పిఎస్ డిమాండ్



**మడకశిర,మే31.అక్షర టైమ్స్:** మడకశిర పట్టణ కేంద్రంలో ఉన్న డిహెచ్ పి ఎస్ కార్యాలయం నందు ఆదివారం దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మార్ హనుమంతు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం జర్నలిజం అటువంటి సీనియర్ జర్నలిస్ట్ రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ కె నాగేశ్వరరావు పై నమోదైన కేసును తక్షణం ఉపసంహరించుకోవాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం ఆర్ హనుమంతు డిమాండ్ చేశారు. కేవలం ఒక టీవీ డెబిట్ లో చేసిన వ్యాఖ్యలకు కక్ష సాధింపు, ధోరణితో కేసులు పెట్టడం అరెస్టులకు ప్రయత్నించడం భావ ప్రకటన స్వేచ్ఛకు, రాజ్యాంగ హక్కులకు విరుద్ధమని ప్రభుత్వాలు,నాయకులు విమర్శలను సహనంతో స్వీకరించాలని, ఒక జర్నలిస్ట్ తనకు అందిన సమాచారాన్ని ప్రజల ముందు పెట్టడం నేరం కాదని, సమాచారం తప్పని తెలిసిన వెంటనే ప్రొఫెసర్ నాగేశ్వరరావు బేసరత్తుగా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకు తీసుకున్నారని క్షమాపణ కూడా చెప్పారని అయినా ప్రొఫెసర్ నాగేశ్వరరావు ను వేధించడం ఏంటని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఎమ్మార్ హనుమంతు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జర్నలిస్టుల గొంతు నొక్కే చర్యలను ఆపాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో చర్చ, విమర్శ, భిన్నాభిప్రాయాలకు ఎప్పుడు స్థానం ఉండాలని ఇటువంటి చర్యలకు పాలపడకూడదు అని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఎమ్మార్ హనుమంతు అన్నారు. ప్రొఫెసర్ కె నాగేశ్వరరావు పై కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి వాక్ స్వాతంత్రానికి గొడ్డలి పెట్టని, తప్పు తెలిసి వెంటనే క్షమాపణ చెప్పినా జర్నలిస్టులపై కక్క సాధింపు చర్యలు తగవన్నారు. ప్రొఫెసర్ కె నాగేశ్వరరావు పై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని డిహెచ్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం. ఆర్.హనుమంతు డిమాండ్ చేశారు.

# ప్రధానమంత్రి మనసులో మాట కార్యక్రమం మన్ కిబాత్ లో పాల్గొన్న కాపు రామచంద్రారెడ్డి



**రాయదుర్గం,మే31.అక్షర టైమ్స్:** రాయదుర్గం పట్టణంలోని బీజేపీ కార్యకర్త ఎన్.బద్రీనాథ్ నివాసంలో, భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మనసులో మాట కార్యక్రమం "మన్ కీ బాత్" లో రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షు డు, మాజీ శాసనసభ్య డు కాపు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఆర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జీ.వి. నాయుడు , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ , మాజీ కౌన్సిలర్లు డిష్ గోవింద్ , వన్నూరప్ప , షబ్బీర్ , మండల అధ్యక్షు డు నాగరాజు , ఏటూరు మహేష్ , డాక్టర్ శివ రుద్ర , జగతి కృష్ణ , కసందుల కుమార్ , వాల్మీకి పవన్ , బీజేపీ నాయకులు భాషా తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శోకసంద్రంలో ఉన్న టీడీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

- ఆనంద్ భౌతికయానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి
- వెంకటనారాయణపల్లిలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి





**ఆమడగూరు,మే31.అక్షర టైమ్స్:** పుట్టపర్తి నియోజకవర్గం లోని ఆమడ గూరు మండలంలో నీ వెంకటనారాయణపల్లికి చెందిన రేషన్ డీలర్ చంద్ర తండ్రి ఆనంద్ మృతి చెందడంతో, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆదివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా డీలర్ చంద్ర తండ్రి మృతుడు ఆనంద్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆనంద్ మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొన్న డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు కూడా ఆయనకు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ గోపాల్ రెడ్డి, మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, కుమార్ రెడ్డి నాంజప్ప బోడెప్ప కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య



**ధర్మవరం,మే31.అక్షర టైమ్స్:** పట్టణంలోని 40 వార్డులలో గల పెన్షన్ దారులకు తమ ఇంటి వద్దకే మా సచివాలయ ఉద్యోగులు పెన్షన్ పంపిణీ చేస్తారని మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షన్ దారులు పెన్షన్ ఇచ్చే అధికారులకు గానీ సిబ్బందికి గాని ఎటువంటి లంచము ఇవ్వరాదని, అలా ఎవరైనా అడిగిన ఎడల మాకు సమాచారం అందించాలని తెలిపారు. పట్టణంలోని వాడులలో గుంపులు, గుంపులుగా పెన్షన్లు తీసుకోరాదని, అలా తీసుకుంటే సంబంధిత పెన్షన్ అధికారిపై కఠినమైన చర్యలు ఉంటాయని, తప్పనిసరిగా ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేయాలని వారు స్పష్టం చేశారు. మొత్తం పట్టణంలో 17,744 మందికి రూ. 7 కోట్ల, 81 లక్షల, 32వేల ఐదు వందల రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. పట్టణములో పెన్షన్ దారులకు 290 మంది సచివాలయ ఉద్యోగులు జూన్ 1వ తేదీ, రెండవ తేదీలలో మాత్రమే పంపిణీ చేస్తారని తెలిపారు. కావున పెన్షన్ దారులు తమ ఇంటి వద్దనే ఉండి, పెన్షన్ తీసుకోవాలని తెలిపారు. 12 రకాలైన పెన్షన్లలో వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత, కల్లుగీత, అభయహస్తం, వివిధ కళాకారులు, డయాలసిస్, సైనిక్ సైన్యం, మత్స్యకారులు తదితర వారికి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పెన్షన్ల పంపిణీ మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, స్వర్ణ వార్డ్ సచివాలయ ఉద్యోగుల మేనేజర్ అశ్వర్థ నారాయణ, టి పి ఆర్ ఓ పెనుబోలు విజయభాస్కర్ పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. కావున పెన్షన్దారులు పెన్షన్ పంపిణీ విషయంలో సహకరించాలని తెలిపారు.

# ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం



**అనంతపురం,మే31.అక్షర టైమ్స్:** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్ పర్సన్ డాక్టర్ .ఎస్. నిర్మలమురళి అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. ట్రస్టు సభ్యులు శ్రీనివాసులు వారి తాత స్వతంత్ర సమరయోధులు పెనుకొండ సమితి మాజీ ప్రెసిడెంట్ కీర్తిశేషులు రామచంద్రయ్య గారి వర్ధంతి సందర్భంగా ఆదివారం కార్యక్రమానికి సహకారం అందించటంతో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం చేశామన్నారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. అనారోగ్య సమస్యలతో సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజల ఆకలి తీర్చడం సంతోషంగా ఉందన్నారు. అవసరంలోనూ ఆపదలోనూ ఉన్నవారికి సహాయం చేయాలని కోరారు. ఇవాళ దాదాపు 200 మందికి అన్నదానం చేసామన్నారు. పేదల ఆకలి తీర్చడం అదృష్టంగా భావించి వీలున్న ప్రతి ఒక్కరు అన్నదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఓబుళపతి, రామకృష్ణ, కిష్టప్ప, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ 83వ జయంతి వేడుకలు




**అనంతపురం,మే31.అక్షర టైమ్స్:** సూపర్ స్టార్ కృష్ణ 83వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.నగరంలో అరవింద నగర్ లోని మహిళా వృద్ధాశ్రమ నందు కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. కృష్ణ సేన నాయకులు నూర్ మహమ్మద్ ఆధ్వర్యంలో మహిళ వృద్ధాశ్రమ నందు వస్త్ర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ సేన నాయకులు విజయ్ కృష్ణ హాజరైన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కృష్ణ మహేష్ లను స్ఫూర్తిగా తీసుకొని కృష్ణసేన నాయకులు ఇలాంటి అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో కృష్ణ సేన నాయకులు అరవింద్ రెడ్డి జూటూరు శ్రీనివాసులు రాజా శివ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన సూపర్ టెండెంట్ ఇంజనీర్ నాగ మోహన్కు ఘనంగా ఆత్మీయ సన్మాన మహోత్సవం



**ధర్మవరం,మే31.అక్షర టైమ్స్:** ధర్మవరం పట్టణానికి చెందిన నాగ మోహన్ 34 సంవత్సరాల పాటు సుదీర్ఘ సేవలందించి పదవి విరమణ చేయడం జరిగింది నాగ మోహన్ పదవీ విరమణ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఘనంగా పదవీ విరమణ ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా దేవీ నర్సింగ్ హోమ్ డైరెక్టర్ పద్మా, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయ చంద్రారెడ్డి ,బుక్కపట్నం మండలం సింగల్ విండో అధ్యక్షులు చిన్ని కృష్ణ , కాకతీయ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ డైరెక్టర్ శెట్టిపి సూర్య ప్రకాష్ రెడ్డి రిటైర్డ్ మున్సిపల్ ఇంజనీర్లు ప్రసాద్, రమేష్, హిందూపూర్ ఇంజనీర్ హరనాథ్ హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ నాగ మోహన్ 1992 సంవత్సరంలో అసిస్టెంట్ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా హిందూపురం నందు ఉద్యోగ ప్రవేశం చేసి అంచలంచలుగా ఎదిగి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా సూపర్ టెండెంట్ ఇంజనీర్గాగా ఏలూరు నగర పాలక సంస్థ నందు పదవీ విరమణ చేయడం జరిగిందన్నారు. నాగ మోహన్ కొత్తచెరువు నందు జన్మించి మున్సిపల్ ఇంజనీర్గా వివిధ హోదాల్లో పనిచేసే తన వంతుగా ఉద్యోగ నిర్వహణలో నిబద్ధతగా పనిచేసి అందరి మన్ననలు పొంది అనంతపురం నగరం నందు సూపర్డెంట్ ఇంజనీర్గా పనిచేసినప్పుడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస అవార్డులను అందుకోవడం జరిగింది అని తెలిపారు.పదవీ విరమణ ఆత్మీయ సన్మాన మహోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ సిబ్బంది, మున్సిపల్ అధికారులు,బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున నాగమోహన్ దంపతులను ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు.

# గాండ్లపెంట ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడు సన్మానిస్తున్న సహ ఉపాధ్యాయులు


- రెక్క మాను ఉన్నత పాఠశాల వ్యాయామ ప్రధానోపాధ్యాయుడు ఖాదరవలి సన్మానిస్తున్న ఉపాధ్యాయులు ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనది



**గాండ్లపెంట,మే31.అక్షర టైమ్స్:** ఉపాధ్యాయ వృత్తి ఉత్తమైనదని విద్యాధికారులు కృష్ణా నాయక్ శ్రీనివాసులు గోపాల్ నాయక్ పేర్కొన్నారు గాండ్లపెంట ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ముంతాజ్అలీ వెతమాను పాఠశాలలు వ్యాయామ ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఖాదర్ వలీ పదవి వీరమన పొందగా సహా ఉపాధ్యాయు లు సత్కరించారు 36 ఏళ్లకు పైగా ఉపాధ్యాయ వృత్తిలో అందించిన సేవలను కొనియాడారు సొంత గ్రామంలో చదువుకున్న చోటే ఉపాధ్యాయుడిగా పని చేస్తూ పదవి విరమణ పొందడం ఆనందకరమని ముంతాజ్ అలీ అన్నారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ పాఠశాల కమిటీ చైర్మన్ బాబ్జాన్ సహా ఉపాధ్యాయుడు కుటుంబ సభ్యులు జ్ఞాపకాలు అందజేసి సత్కరించారు

# నెయ్యితో ఇలా ఫేస్ ప్యాక్ ట్రై చేయండి బంగారు వర్ణంలో మెరిసిపోవడం పక్కా





ఆహారంలో నూనె కంటే నెయ్యి ఎల్లప్పుడూ మంచిదని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. ఎందుకంటే ఆయుర్వేదంలో కూడా నెయ్యి మంచి ఆరోగ్యకరమైన పదార్థం పిలుస్తారు. నెయ్యి తీసుకోవడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. నెయ్యితో ఆరోగ్యం మాత్రమే కాదు, ఆరోగ్యకరమైన, ప్రకాశించే, మచ్చలేని చర్మాన్ని అందించడంలో కూడా సహాయపడుతుంది. నెయ్యిలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు అలాగే విటమిన్లు %ూ, ఐ, జు, ఖ ఉంటాయి. నెయ్యిని ఆహారంలో భాగంగా మాత్రమే కాకుండా.. చర్మానికి అప్లై చేయటం వల్ల కూడా మీరు ఊహించని లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం... ఇంట్లో ఉండే సాధారణ పదార్థలను నెయ్యితో కలిపి ఫేస్ ప్యాక్‌గా ఉపయోగించుకోవచ్చు. దీనిలో శనగపిండి, నెయ్యి ఫేస్ ప్యాక్ మీ చర్మాన్ని మృదువుగా, తాజాగా మార్చేస్తుంది. రెండు చెంచాల శనగపిండిని రెండు చెంచాల నెయ్యితో కలిపి పేస్ట్ తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మీ ముఖంపై అప్లై చేసి దాదాపు 30 నిమిషాలు అలాగే ఉంచండి. దీని తరువాత చేతులతో స్మూత్‌గా మసాజ్ చేసుకోవాలి. అరగంట ఆరిన తరువాత ముఖాన్ని శుభ్రమైన నీటితో కడగాలి. క్రమంగా మీ ముఖంలో యవ్వనపు కాంతి పెరుగుతుంది. ఇంట్లో ఉండే సాధారణ పదార్థలను నెయ్యితో కలిపి ఫేస్ ప్యాక్‌గా ఉపయోగించుకోవచ్చు. దీనిలో శనగపిండి, నెయ్యి ఫేస్ ప్యాక్ మీ చర్మాన్ని మృదువుగా, తాజాగా మార్చేస్తుంది. రెండు చెంచాల శనగపిండిని రెండు చెంచాల నెయ్యితో కలిపి పేస్ట్ తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మీ ముఖంపై అప్లై చేసి దాదాపు 30 నిమిషాలు అలాగే ఉంచండి. దీని తరువాత చేతులతో స్మూత్‌గా మసాజ్ చేసుకోవాలి. అరగంట ఆరిన తరువాత ముఖాన్ని శుభ్రమైన నీటితో కడగాలి. క్రమంగా మీ ముఖంలో యవ్వనపు కాంతి పెరుగుతుంది.

1 / 5

నెయ్యి ఉపయోగించి ఫేస్ ప్యాక్ తయారు చేయడం చాలా సులభం. దీనికి మన ఇంట్లో ఉండే పదార్థాలు చాలు. దీనికోసం ఒక గిన్నెలో 2 చెంచాల నెయ్యి, అర చెంచా తేనె కలుపుకోవాలి. ఈ పేస్ట్‌లో చిటికెడు పసుపు కలిపి, ముఖానికి అప్లై చేయండి. ఓ అరగంట బాగా ఆరనివ్వాలి ఆ తర్వాత ఫేస్ వాష్ చేయండి. నెయ్యి ఉపయోగించి ఫేస్ ప్యాక్ తయారు చేయడం చాలా సులభం. దీనికి మన ఇంట్లో ఉండే పదార్థాలు చాలు. దీనికోసం ఒక గిన్నెలో 2 చెంచాల నెయ్యి, అర చెంచా తేనె కలుపుకోవాలి. ఈ పేస్ట్‌లో చిటికెడు పసుపు కలిపి, ముఖానికి అప్లై చేయండి. ఓ అరగంట బాగా ఆరనివ్వాలి ఆ తర్వాత ఫేస్ వాష్ చేయండి.




2 / 5

మెరిసే, మచ్చలేని చర్మాన్ని పొందడానికి మీరు మీ ముఖానికి పాలతో నెయ్యిని కలిపి అప్లై చేసుకోవచ్చు. దీని కోసం అర టీస్పూన్ నెయ్యి, కొద్దిగా పచ్చి పాలు, 2 టీస్పూన్ల శనగపిండి కలిపి మందపాటి పేస్ట్‌ను తయారు చేసుకోవాలి. మీ ముఖం, మెడకు పూర్తిగా అప్లై చేసుకోవాలి. 15 నిమిషాలు అలాగే ఉంచండి. అది ఆరిన తర్వాత మసాజ్ చేసి చల్లటి నీటితో మీ ముఖాన్ని కడగాలి. మీ ముఖంలోని మచ్చలను తొలగించడానికి, ఈ ప్యాక్‌ను వారానికి 1-2 సార్లు అప్లై చేయండి. మెరిసే, మచ్చలేని చర్మాన్ని పొందడానికి మీరు మీ ముఖానికి పాలతో నెయ్యిని కలిపి అప్లై చేసుకోవచ్చు. దీని కోసం అర టీస్పూన్ నెయ్యి, కొద్దిగా పచ్చి పాలు, 2 టీస్పూన్ల శనగపిండి కలిపి మందపాటి పేస్ట్‌ను తయారు చేసుకోవాలి. మీ ముఖం, మెడకు పూర్తిగా అప్లై చేసుకోవాలి. 15 నిమిషాలు అలాగే ఉంచండి. అది ఆరిన తర్వాత మసాజ్ చేసి చల్లటి నీటితో మీ ముఖాన్ని కడగాలి. మీ ముఖంలోని మచ్చలను తొలగించడానికి, ఈ ప్యాక్‌ను వారానికి 1-2 సార్లు అప్లై చేయండి.

3 / 5

ముఖంలో ట్యాన్ పూర్తిగా తొలగించి మెరిసే చర్మాన్ని పొందడానికి, నెయ్యి, పసుపు కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. నెయ్యి, పసుపు కలిపిన మిశ్రమాన్ని ముఖానికి చక్కటి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. దాదాపు 15 నిమిషాల పాటు పూర్తిగా ఆరనివ్వండి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని కడగాలి. ముఖంలో ట్యాన్ పూర్తిగా తొలగించి మెరిసే చర్మాన్ని పొందడానికి, నెయ్యి, పసుపు కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. నెయ్యి, పసుపు కలిపిన మిశ్రమాన్ని ముఖానికి చక్కటి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. దాదాపు 15 నిమిషాల పాటు పూర్తిగా ఆరనివ్వండి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని కడగాలి.

4 / 5

ముఖం మీద మొటిమలు, నల్లటి వలయాలు ఉంటే.. ప్రతిరోజూ నెయ్యితో మీ ముఖాన్ని మసాజ్ చేయడం ప్రారంభించండి. నెయ్యి ఒక సహజ యాంటీఆక్సిడెంట్, ఇది చర్మ సమస్యలను మూలం నుండి తొలగిస్తుంది. కళ్ళ కింద నల్లటి వలయాలు, నల్లటి మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. నెయ్యితో తయారు చేసుకునే ఈ ఫేస్ ప్యాక్‌ను వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు. ఈ ఫేస్ ప్యాక్ ను మీ ముఖం మీద ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా ఈ సమయంలో మీ కళ్ల ప్రాంతంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ముఖం మీద మొటిమలు, నల్లటి వలయాలు ఉంటే.. ప్రతిరోజూ నెయ్యితో మీ ముఖాన్ని మసాజ్ చేయడం ప్రారంభించండి. నెయ్యి ఒక సహజ యాంటీఆక్సిడెంట్, ఇది చర్మ సమస్యలను మూలం నుండి తొలగిస్తుంది. కళ్ళ కింద నల్లటి వలయాలు, నల్లటి మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. నెయ్యితో తయారు చేసుకునే ఈ ఫేస్ ప్యాక్‌ను వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు. ఈ ఫేస్ ప్యాక్ ను మీ ముఖం మీద ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా ఈ సమయంలో మీ కళ్ల ప్రాంతంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

# అత్యున్నత స్థానం పొందడానికి విద్య ఒక్కటే ఏకైక మార్గం




**- యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప**

**రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ రమణయ్య**

**అనంతపురం,మే31.అక్షర టైమ్స్:** ఉరవకొండ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో విడపనకల్లు వజ్రకరూరు ఉరవకొండ మూడు మండలాలకు సంబంధించిన మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమ క్షంలో అభినందన సభను ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి దేవేంద్రమ్మ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోటేశ్వరప్ప రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ రమణయ్య హాజరయ్యారు జిల్లా కార్యదర్శి శేఖర్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ రమణయ్య మాట్లాడుతూ విద్య అనే జ్ఞానం విద్యార్థి దశ నుండి దేశంలో లేదా ప్రపంచంలో ఏ స్థాయి కన్నా ఎదగడానికి ఉపయోగపడే గొప్ప సాధనం అన్నారు దీనికి పేదరికం అడ్డు కాదని ప్రభుత్వ బడులలో చదువుకుంటూ 587 మార్కులు సాధించడం ఆషామాసి కాదని కార్పొరేట్ లేదా ప్రైవేట్ బడులలో వారిని రాత్రి పగలు విరామం లేకుండా ఆటలు లేకుండా చదివించడం ద్వారా ఎక్కువ మార్కులు వచ్చినప్పటికీ వారు ఎక్కువ ఒత్తిడికి గురై మానసిక శారీరకశీ గా నష్టపోయి భవిష్యత్తులో వారు సమాజంలో చిన్న సమస్యల కూడా ఎదుర్కొనే పరిస్థితి ఉండదు అన్నారు అందుకే పిల్లలను ఆటపాటలతోపాటు సాంస్కృతి కార్యక్రమాల్లోనూ పాల్గొనేటట్లు చూడాలని సమాజం పట్ల అవగాహన కలిగించాలని మానవతా విలువలు పెంపొందించాలని వారు ఏ స్థాయికి ఎదిగిన తల్లిదండ్రులను పెద్దలను గురువులను గౌరవించే విధంగా ఎదగాలని సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని అన్నారు జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప మాట్లాడుతూ విద్య అనేది గొప్ప జ్ఞానమని దీన్ని ఎంత పంచిన అంతా నైపుణ్యత పెరుగుతుందని ఎవరు దోచలేరు దొంగలు ఎత్తుకపోరు అన్న దమ్ములు పంచుకోలేరు విద్య ధనం విశ్వం లోనే గొప్పది అన్నారు ఇప్పటినుండి మీరు ఇంకా కష్టపడి చదివి మంచి స్థాయికి ఎదగాలని అందుకోసం మీరు రోజు కనీసం నాలుగు గంటలు రెగ్యులర్గా చదివి ఎన్ఐటి, ఐఐటి, ఎంబిబిఎస్, గ్రూప్ వన్ ఆఫీసర్లుగా ఎదగాలని అందుకోసం మీరు కష్టపడి చదవాలని మీ భవిష్యత్తును మీరే చక్కదిద్దుకోవాలని ఈ సమాజానికి ఉపయోగపడే విధంగా గొప్ప స్థాయి చేరే విధంగా నిర్దేశించుకుని మీ గోల్ చేరుకోవాలని ఎప్పటికీ మీ తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని అన్నారు ఈ ప్రపంచంలో విద్యకు ఉన్న ప్రాధాన్యత మనం అర్థం చేసుకోవాలని వ్యక్తి గొప్పగా ఎదగాలి అంటే ఒక్కటే ఏకైక మార్గమని అన్నారు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య మాట్లాడుతూ మీరు గ్రామీణ స్థాయిలో ఉండి ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ 550 పై చిలుకు మార్కులు సాధించడం చాలా గొప్పది అన్నారు భవిష్యత్తులో ఇంకా కష్టపడి చదివి మంచి ఉద్యోగం తెచ్చుకొని సమాజానికి సేవ చేయాలని అన్నారు రాష్ట్ర సహాధ్యక్షులు రామప్ప చౌదరి మాట్లాడుతూ యుటిఎఫ్ 10వ తరగతి విద్యార్థుల కోసం మోడల్ పేపర్స్ ప్రతి సంవత్సరం ఉద్ధరించి ఇస్తున్నామని వీటిలో దాదాపు 80% పై బడి మార్పులు సాధిస్తున్నారని ఇవే రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది విద్యార్థులకు ఉపయోగపడుతున్నాయని అన్నారు ఉరవకొండ జోన్ లో విడపనకల్ ఉరవకొండ వజ్రకరూరు మండలాలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన సావిత్రి స్వాతి పవన్ కుమార్ విద్య నాశ్రీనిబాను పల్లవి అనూష మినీహాస్ నందకిషోర్ విద్యార్థులకు ఒక మేమేంటో ఒక గిఫ్ట్ ఒక్కొక్కరికి 1000 రూపాయలు ఇవ్వడం మాకు ఆనందంగా ఉందని అన్నారు ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మీ భవిష్యత్తును గొప్పగా ఉండేటట్లు చదవాలని అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు మండల నాయకులు రఘు లక్ష్మీనారాయణ రాంబాబు నాగరాజు శ్రీనివాసులు ఉమాపతి రాంబాబు ప్రసన్న కుమార్ మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత్‌కు కొత్త సవాల్.. పిల్లల్లో చాపకింద నీరులా ఆ వ్యాధి.. నగరాల్లోని చిన్నారులపైనే పంజా

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.2 మిలియన్ల మంది (0-19 ఏళ్లలోపు) టైప్ 1 మధుమేహంతో సతమతమవుతుండగా, ఇందులో భారత్ వాటా గణనీయంగా ఉంది. దేశంలో ఈ పరిస్థితి ఆందోళనకరంగా మారుతోంది. చిన్నపిల్లల్లో టైప్ 1 మధుమేహం కేసుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, దీనిపై అవగాహన, అందుబాటులో ఉన్న వనరులు ఇప్పటికీ పరిమితంగానే ఉన్నాయి. టైప్ 1 మధుమేహం అనేది ఒక స్వయం ప్రతిరక్షక వ్యాధి. దీనిలో ప్యాంక్రియాస్ చాలా తక్కువ లేదా అసలు ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయదు. ఇది టైప్ 2 మధుమేహంలా జీవనశైలి కారకాలతో ముడిపడి ఉండదు. తరచుగా పిల్లలు, టీనేజర్స్‌లో ఇది బయటపడుతుంది. అంతర్జాతీయ డయాబెటిస్ ఫెడరేషన్ (ఐడీఎఫ్) ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 0-19 సంవత్సరాల వయస్సు గల దాదాపు 1.2 మిలియన్ల మంది దీని బారిన పడ్డారు. ఇందులో భారతదేశం గణనీయమైన వాటాను కలిగి ఉంది. భారతదేశంలో సుమారు లక్ష మందికి పైగా పిల్లలు టైప్ 1 మధుమేహంతో జీవిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో దీని ప్రాబల్యం గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణాల్లో ఎక్కువగా ఉన్నట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఉదాహరణకు, హర్యానాలోని కర్నాల్‌లో, పట్టణ ప్రాంతాల్లో ప్రతి లక్ష మందికి 26.6 మందికి ఈ వ్యాధి ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో ఇది 4.27 మందిగా ఉంది.

### లక్షణాలు ఇలా ఉంటున్నాయి..

ముంబైకి చెందిన 16 ఏళ్ల విద్యార్థి ఆరవ్ మెహతా మాట్లాడుతూ, టైప్ 1 మధుమేహంతో జీవించడం అనేది ఎప్పుడూ సిద్ధంగా ఉండటమే అని తెలిపారు. "నా ఫోన్ మాదిరిగానే నా ఇన్సులిన్ కిట్‌ను కూడా ఎప్పుడూ నా వెంట తీసుకెళ్తాను. ఇది నా జీవితంలో ఒక భాగమైపోయింది" అని ఆరవ్ పేర్కొన్నారు. అహ్మదాబాద్‌లోని బీజే మెడికల్ కాలేజ్ అధ్యయనం ప్రకారం, టైప్ 1 మధుమేహం ఉన్న పిల్లల్లో 81.4% కేసులలో అధిక మూత్రవిసర్జన (పాలియూరియా), అధిక దాహం (పాలిడిప్సియా) లక్షణాలు కనిపించాయి. "టైప్ 1 మధుమేహం యొక్క ప్రారంభ నిర్ధారణ ప్రాణాలను కాపాడుతుంది. వివరించలేని బరువు తగ్గడం లేదా అధిక దాహం వంటి సంకేతాలను తల్లిదండ్రులు ఎప్పుడూ విస్మరించకూడదు" అని డయాబెటాలజిస్ట్ డాక్టర్ సమీర్ మల్హోత్రా అన్నారు.



### చికిత్స, క్యూర్ ఎలా ఉంటుంది..

ప్రతిరోజూ అనేక ఇంజెక్షన్లు తీసుకోవడం లేదా ఇన్సులిన్ పంపులను ఉపయోగించడం. సరైన స్థాయిలను నిర్వహించడానికి క్రమం తప్పకుండా రక్తంలో చక్కెర స్థాయిలను తనిఖీ చేసుకోవడం. కార్బోహైడ్రేట్లు నియంత్రించబడిన సమతుల్య భోజనం తీసుకోవడం. ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరచడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటివి చేయాలి.

### భారత్ ఎదుర్కొంటున్న సవాళ్లు

పిల్లలకు మధుమేహం వస్తుందని చాలా మందికి తెలియదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, ఇన్సులిన్, పర్యవేక్షణ పరికరాలు, శిక్షణ పొందిన ఆరోగ్య నిపుణుల అందుబాటు సరిగా లేదు. జీవితకాల ఇన్సులిన్ థెరపీ, పర్యవేక్షణ ఖర్చు చాలా కుటుంబాలకు భరించలేని భారంగా మారుతోంది. పిల్లలు సామాజిక వివక్షను ఎదుర్కొని, భావోద్వేగ, మానసిక ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉంది.

పరిష్కార మార్గాలు

టైప్ 1 మధుమేహం లక్షణాలు, దానిని ఎలా నిర్వహించాలో ప్రజలకు అర్థం చేసుకోవడానికి అవగాహన ప్రచారాలు సహాయపడతాయి. దేశవ్యాప్తంగా ఆరోగ్య సేవలను మెరుగుపరచాలి, తద్వారా ఇన్సులిన్, రక్తంలో చక్కెర పర్యవేక్షణ సాధనాలు సులభంగా అందుబాటులో ఉంటాయి. పిల్లలలో మధుమేహాన్ని త్వరగా గుర్తించి, చికిత్స చేయడానికి వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. కుటుంబాలకు అవసరమైన సహాయం లభించేలా చూసుకోవడానికి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో టైప్ 1 మధుమేహాన్ని చేర్చాలని నిపుణులు సూచిస్తున్నారు.

# విటమిన్ బి 12 లోపంతో బాధపడుతున్నారా ఈ ఒక్క వస్తువును పెరుగుతో కలిపి తినండి..



మన ఆరోగ్యానికి విటమిన్లు, మినరల్స్ అవసరం తప్పనిసరి. విటమిన్ల లోపం కారణంగా తీవ్ర అనారోగ్యాల బారినపడాల్సి వస్తుంది. శరీరానికి అత్యంత అవసరమైన సూక్ష్మ పోషకాల్లో విటమిన్ బి12 ఒకటి. విటమిన్ బి 12 మన శరీరానికి చాలా ముఖ్యమైనది. ఇది నీటిలో కరిగే విటమిన్. రక్తహీనత నుంచి మతిమరుపు వరకు.. నరాల బలహీనత నుంచి డిప్రెషన్ వరకు ఎన్నో రకాలుగా ఇది మనల్ని ప్రభావితం చేస్తుంది. మన శరీరంలో విటమిన్ బి 12 తగినంత లేకపోతే అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా అరికాళ్లు, అరచేతుల తిమ్మిర్లు ఎక్కువగా వస్తుంటాయి. అయితే, దీనిని భర్తీ చేసేందుకు తగిన ఆహారాన్ని తీసుకోవచ్చు. అయితే దీన్ని పెంచుకోవడానికి ఆహారంలో ఏయే అంశాలు చేర్చుకోవాలో చాలా మందికి తెలియదు. కాబట్టి, అందుకు అవసరమైన ఆహారాలేంటో తప్పనిసరిగా తెలుసుకోవాల్సి ఉంటుంది. పెరుగులో కొంత మొత్తంలో విటమిన్ బి 12 ఉంటుంది. కానీ మీరు దానికి పోషక ఈస్ట్ జోడించినప్పుడు, ఇందులోని బి 12 మరింత ఎక్కువ అవుతుంది. ముఖ్యంగా శాకాహారులకు ఇది ఎంతో మేలు చేస్తుంది. పోషక ఈస్ట్ అనేది ప్రత్యేక ఆహార-గ్రేడ్ ఈస్ట్ నుండి తయారైన పసుపురంగు పొడి. దీనికి కృత్రిమంగా విటమిన్ బి12 కలుపుతారు. ఇది జున్ను వలె రుచిగా ఉంటుంది. మరియు మార్కెట్లో సులభంగా లభిస్తుంది. మీరు 1 కప్పు పెరుగులో 1 టీస్పూన్ పోషక ఈస్ట్ తీసుకోవచ్చు. దీన్ని బ్రేక్ ఫాస్ట్ లేదా లంచ్ తో తీసుకోవచ్చు. రుచిని పెంచడానికి మీరు కొద్దిగా నల్ల ఉప్పు లేదా కాల్చిన జీలకర్రను జోడించవచ్చు. రోజూ పెరుగులో 1-2 టీస్పూన్ల న్యూట్రీషియన్ ఈస్ట్ కలిపి తీసుకుంటే సరిపోతుంది. ఇది మీ రోజువారీ విటమిన్ బి 12 అవసరాన్ని చాలావరకు నెరవేరుస్తుంది.

**బహిరంగంగా ధూమపానం చేస్తే రూ.13,000 ఫైన్ కట్టాల్సిందే...!**

మేకప్ లేకుండా చూసుడు కష్టమే..! ఎయిర్‌పోర్టులో మహిళకు వింత అనుభవం

అలాంటి మెసేజ్‌లతో జర భద్రం..! హైదరాబాద్ జలమండలి అలెర్ట్..

అమెరికా స్పెల్లింగ్ బీ పోటీల్లో భారత సంతతి బాలుడి ఘన విజయం..

అయితే, ఇది ప్రత్యేకించి మీరు మాంసం, చేపలు తినకపోతే. ఈ మిశ్రమం విటమిన్ బి 12 లోపాన్ని తొలగిస్తుంది. ఇది అలసట, బలహీనత మరియు మతిమరుపు వంటి సమస్యలను తగ్గిస్తుంది. పెరుగు ప్రోబయోటిక్ కాబట్టి ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మీకు ఈస్ట్ అలెర్జీ ఉంటే లేదా మీరు ఏదైనా ప్రత్యేక మందులు తీసుకుంటుంటే, వైద్యుడిని అడిగిన తర్వాత మాత్రమే తీసుకోండి. పెరుగులో లాక్టోస్ ఉంటుంది, కాబట్టి లాక్టోస్ అసహనం ఉన్నవారు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతిరోజూ పెరుగు మరియు పోషక విలువలు తీసుకోవడం ద్వారా, మీ శరీరంలో విటమిన్ బి 12 స్థాయి క్రమంగా మెరుగుపడుతుంది. శాకాహారులు బి 12 పొందడానికి ఇది సరళమైన, చౌకైన మరియు ప్రభావవంతమైన మార్గం.


# ఉలవలు తింటే ఇన్ని లాభాలా

ఉలవలు జీర్ణ ప్రక్రియను మెరుగుచేస్తాయి. మలబద్ధకం, గ్యాస్ వంటి జీర్ణవ్యవస్థ సమస్యలను నివరిస్తుంది. కిడ్నీల్లో రాళ్ల సమస్యతో బాధపడేవారికి ఉలవలు ఎంతో బాగా ఉపయోగపడతాయి. బరువు తగ్గాలనుకునే వారికి చక్కటి ఔషదంలా ఉపయోగపడతాయి. కఫం సమస్యలు కూడా



రావు.దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉలవలు ఆకలిని పెంచుతాయి. పిల్లలకు ఉలవులు పెడితే మంచిది. ఉలవలు ఎంతో ఆరోగ్యకరం. వీటిని క్రమంగా తీసుకోవటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలుంటాయి. ఉలవల్లో ప్రొటీన్లు, ఐరన్, క్యాల్షియం, ఫాస్ఫరస్, ఫైబర్ అధికంగా ఉంటాయి. వీటిని తీసుకోవటం వల్ల పోషకాహార లోపం సమస్యను అధిగమించవచ్చు. శరీరంలోని చక్కెర స్థాయిలను తగ్గించడంలో ఉలవలు ఎంతో మేలు చేస్తాయి. ఇవి దయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుతాయి. ఉలవలు తీసుకోవడం వల్ల అధిక ఫైబర్ కంటెంట్ లభిస్తుంది. ఫలితంగా మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం దొరుకుతుంది. మన ఆరోగ్యానికి అవసరమైన అనేక పోషకాలు ఉలవలలో పుష్కలంగా ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఫైబర్ ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఐరన్, పాస్ఫరస్, జింక్, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉన్నాయి. దీనిలో యాంటీ-అడిపోజెనిక్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ-హైపర్గ్లైసీమిక్, యాంటీ-హైపర్ కొలెస్ట్రాలెమిక్ లక్షణాలు ఉన్నాయి. చలికాలంలో ఉలువలు తీసుకుంటే%ా% శ్వాస సమస్యలు తగ్గుతాయి. కఫం సమస్యలు కూడా రావు.దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉలవలు ఆకలిని పెంచుతాయి. పిల్లలకు ఉలవులు పెడితే మంచిది. ఉలువలను డైట్ లో చేర్చుకోవటం వల్ల మూత్రాశయ సమస్యలు తగ్గుతాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉలవల్లో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. వీటిని డైట్ లో చేర్చుకోవటం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. ఉలవలు జీర్ణ ప్రక్రియను మెరుగుచేస్తాయి. మలబద్ధకం, గ్యాస్ వంటి జీర్ణవ్యవస్థ సమస్యలను నివరిస్తుంది. కిడ్నీల్లో రాళ్ల సమస్యతో బాధపడేవారికి ఉలవలు ఎంతో బాగా ఉపయోగపడతాయి. బరువు తగ్గాలనుకునే వారికి చక్కటి ఔషదంలా ఉపయోగపడతాయి.

# ఈ రెండు అలవాట్లతో శరీరం షెడ్డుకే మానకపోతే మరణమే..



సిగరెట్ పొగ అయినా, గుట్కా వ్యసనం అయినా.. ప్రతి రకమైన పొగాకు శరీరానికి విషం కంటే తక్కువేం కాదు.. కానీ ధూమపానం మరింత ప్రమాదకరమా లేదా పొగలేని పొగాకు నమలడం కొంత బెటరేమో.. అనే ప్రశ్న చాలా మంది ప్రజల మనస్సులో తలెత్తుతుంటుంది.. అయితే.. నిపుణుల అబి సిగరెట్ పొగ అయినా, గుట్కా వ్యసనం అయినా.. ప్రతి రకమైన పొగాకు శరీరానికి విషం కంటే తక్కువేం కాదు.. కానీ ధూమపానం మరింత ప్రమాదకరమా లేదా పొగలేని పొగాకు నమలడం కొంత బెటరేమో.. అనే ప్రశ్న చాలా మంది ప్రజల మనస్సులో తలెత్తుతుంటుంది.. అయితే.. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రెండు అలవాట్లు ప్రాణాంతకమే.. కానీ వాటి ప్రమాదాలు శరీరానికి వివిధ మార్గాల్లో హాని కలిగిస్తాయి. వివిధ రూపాల్లో దొరుకుతున్న పొగాకు.. శరీరాన్ని ఎలా అనారోగ్యానికి గురి చేస్తుంది..? నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం.. ప్రపంచవ్యాప్తంగా నేడు (మే 31) ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. దీని ద్వారా పొగాకు వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తారు. పొగాకు ఆరోగ్యానికి ఎలా ప్రమాదకరం.. అనేది ఈ కథనంలో తెలుసుకోండి.. సిగరెట్లు, బీడీలు, హుక్కా వంటి పొగాకు ఉత్పత్తులలో ఉండే పొగ ఊపిరితిత్తులకు ప్రత్యక్ష నష్టం కలిగిస్తుంది. ఇందులో ఉండే టార్, నికోటిన్ కార్బన్ మోనాక్సైడ్ వంటి విషపూరిత అంశాలు ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు మాత్రమే కాకుండా గుండె జబ్బులు, స్ట్రోక్, %జ్వూణ% వంటి ప్రాణాంతక వ్యాధులకు కూడా కారణమవుతాయి. పొగాకు పొగలో 7,000 కంటే ఎక్కువ రసాయనాలు ఉంటాయి.. వాటిలో చాలా విషపూరితమైనవి.. కనీసం 70 క్యాన్సర్‌కు కారణమవుతాయి.

**పొగాకు పొగ శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది?**

పొగాకు పొగలో ఉండే తారు ఊపిరితిత్తుల పొరను దెబ్బతీస్తుందని, దీని కారణంగా శ్లేష్మం.. ధూళి బయటకు రాలేవని.. ఇన్ఫెక్షన్ ప్రమాదం పెరుగుతుందని ఆంకాలజిస్ట్ డాక్టర్ డాక్టర్ పునీత్ గుప్తా వివరించారు. గుట్కా, పాన్ మసాలా, ఖైనీ వంటి పొగాకు ఉత్పత్తులను నమలడం వల్ల నోరు, నాలుక, గొంతు క్యాన్సర్ వస్తుంది. వాటిలో ఉండే నైట్రోసమైన్‌లు పాలీసైక్లిక్ ఆరోమాటిక్ హైడ్రోకార్బన్‌లు వంటి క్యాన్సర్ కారక అంశాలు ను దెబ్బతీయడం ద్వారా కణాలలో ఉత్పరివర్తనాలకు కారణమవుతాయి. భారతదేశంలో దాదాపు 90 శాతం నోటి క్యాన్సర్ కేసులు పొగలేని పొగాకు వల్ల సంభవిస్తున్నాయి. దీనితో పాటు, ఇది అన్నవాహిక, గొంతు, క్లోమ క్యాన్సర్‌కు కూడా ప్రధాన కారణం.

**సెకండ్‌హ్యాండ్ పొగ కుటుంబ సభ్యులకు ప్రమాదం**

సెకండ్ హ్యాండ్ పొగ అంటే పొగాకును పీల్చడం ద్వారా వచ్చే పొగను ఇతరులు పీల్చడం. దీనిని పాసివ్ స్మోకింగ్ అని కూడా అంటారు. ధూమపానం.. ధూమపానం చేసేవారిని మాత్రమే కాకుండా అతని చుట్టూ ఉన్నవారిని కూడా ప్రమాదంలో పడేస్తుంది. ఇంట్లో వృద్ధులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలలో సెకండ్‌హ్యాండ్ పొగ క్యాన్సర్, ఉబ్బసం, ఊపిరితిత్తుల వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది.

**పొగాకు ధూమపానం వల్ల కలిగే ప్రమాదాలు ఏమిటి (ఉదా: బీడీ, సిగరెట్, హుక్కా, సిగార్)..**

ఊపిరితిత్తుల క్యాన్సర్ (90% కేసులు)

క్రానిక్ బ్రోన్కైటిస్, ఎంఫిసెమా, జ్వూణ

గుండె జబ్బులు (గుండెపోటు, స్ట్రోక్)

సెకండ్‌హ్యాండ్ పొగ ఇతరులకు కూడా హాని కలిగిస్తుంది.

పొగ శరీరంలోని దాదాపు ప్రతి భాగాన్ని ప్రభావితం చేస్తుంది.

**ఎవరికి ఎక్కువ ప్రమాదకరం?**

నిపుణుల అభిప్రాయం ప్రకారం.. సిగరెట్ తాగడం.. పొగాకు నమలడం.. రెండు రూపాలు సమానంగా ప్రాణాంతకం. ఒకే తేడా ఏమిటంటే ధూమపానం ప్రభావాలు మొత్తం శరీరంపై త్వరగా కనిపిస్తాయి.. అయితే పొగలేని పొగాకు నోరు గొంతు నుండి ప్రారంభించి శరీరాన్ని నెమ్మదిగా నాశనం చేస్తుంది. పొగాకు ఏ రూపంలో వినియోగించినా, అది గుండె, ఊపిరితిత్తులు.. శరీరంలోని ప్రతి కణాన్ని ప్రభావితం చేస్తుంది. దానిని వదిలివేయడమే ఉత్తమ పరిష్కారమని నిపుణులు చెబుతున్నారు.